# ఛానెల్

యూనివర్సిటీకి సెలవులు ఇవ్వడంతో ఇంటికి వెళ్దామని హైదరాబాద్ నుంచి ట్రైన్‌లో విజయనగరం బయల్దేరాడు వరుణ్. వైజాగ్‌లో అతని మావయ్యా వాళ్ళు ఉంటున్నారు. చాలా కాలమయింది వాళ్ళను తను చూసి. అందుకే మనసు మార్చుకొని వైజాగ్‌లో దిగాడు వరుణ్. అప్పటికే రాత్రి పన్నెండయింది. ఆటో పట్టుకొని జగదాంబ సెంటర్‌లో వున్న వాళ్ళ మావయ్యా వాళ్ళింటికి వెళ్ళాడు.

గేటు బయట కాలింగ్ బెల్ చప్పుడు రొద పెడుతుండటంతో గాఢ నిద్ర నుంచి మేల్కొంది పంకజం. తలుపుతీసి లైటు వేసి ఎవరూ? అని అడిగింది.

''నేనత్తయ్యా! వరుణ్‌ని'' అన్నాడతడు.

''నువ్వా బాబూ! ఏమిటీ ఈ వేళప్పుడు చెప్పాపెట్టకుండా ఊడిపడ్డావు?'' అంటూ గేటు తీసి లోపలికి ఆహ్వానించింది.

''ఏం లేదత్తయ్యా! పరీక్షలు అయిపోయాయి, విజయనగరం వెళ్దామని ట్రైన్ ఎక్కాను. కాని చాలా కాలమయింది కదా మిమ్మల్ని చూసి, ఓ సారి పలకరించి వెళ్దామనిపించి ఇక్కడ దిగాను'' అన్నాడు వరుణ్.

''మా నాయనే ఎంత ప్రేమ నాయనా నీకు మా మీద, కాళ్ళు కడుక్కొని రా, అన్నం వడ్డిస్తాను, ఎప్పుడు తిన్నావో, ఏమో'' అని ఆప్యాయత కురిపించింది అత్త.


భోజనం అయిందనిపించి డాబా మీద పడుకుంటానని దుప్పట్లు, దిండు తీసుకొని వంటింట్లో నుంచి మెట్ల వైపు నడుస్తున్నాడతడు. డబుల్ కాట్‌పై నిద్రిస్తున్న మరదలు స్వప్నను చూసి ఆశ్చర్యపోయాడు. తను హైస్కూల్‌లో చదువుతుండగా చూశాడు. ఇప్పుడు డిగ్రీ చదువుతోందని క్రితం సారి ఇంటికి వెళ్ళినపుడు అమ్మ చెప్పింది. ఓ క్షణం అతని చూపులు ఆమె వైపు ప్రసరించాయి. ఎంత చక్కటి రూపం ఆమెది అనుకున్నాడు మనసులో.

డాబాపై వెన్నెలను ఆస్వాదిస్తూ పడుకున్నాడన్న మాటే గాని అతని మనసంతా ఆమె తలపులతో నిండిపోయింది. ఒక్కసారి ఆ సుందర రూపాన్ని ఊహించుకున్నాడు. ఇప్పుడు ఆమె అతని కనుపాపల్లో నడయాడుతోంది. ఆరు సంవత్సరాల క్రితం చూసిన స్వప్న ఇప్పుడు ఎంతగా ఎదిగింది? ఆమె మోములో ప్రశాంతత మూర్తీభవిస్తోంది. ఆమె సజల నయనాలు ముచ్చట గొల్పుతున్నాయి. కాంతులీనే నాజూకైన శరీరం, వత్తైన జుత్తు ఆమెకు మరింత అందాన్నిస్తున్నాయి. కొనదేలిన నాసిక పరిపూర్ణ వ్యక్తిత్వానికి ప్రతీకగా భాసిస్తుంది అనుకొన్నాడు. అమృతాన్ని నింపుకున్న అధరాలు తన మనసులో అలజడి రేపుతున్నాయి. ఇలా సాగుతున్నాయి అతని మానసంలో ఎడతెగని విరహ తలపులు.

☆☆☆

పిక్నిక్‌కు వెళ్ళారు వరుణ్, స్వప్నలు. టైము ఉదయం ఎనిమిది గంటలయింది. ఏటి ఇవతల నుంచి పడవలో అవతలికి వెళ్తున్నారు ఆ జంట. పడవలో ప్రేమికుల ఏకాంతానికి భంగం కలగకుండా ఉండేలా ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు ఉంది. అందులో వారు అతి సన్నిహితంగా కూర్చున్నారు వరుణ్, స్వప్నలు.

వారి శరీరాలు పరస్పరం స్పర్శించుకుంటున్నాయి. ఆ స్పర్శలో ఎంత లాలిత్యం. ఆమె సాన్నిహిత్యం అతనిని ఊహా లోకాలకు తీసుకుపోతోంది. పక్షుల కిలకిలరావాలు, ఏటి గలగలలు ఆ సుందర ప్రకృతిలో ఆమె సాహచర్యంలో అతను. అద్భుత అనుభూతికి లోనవుతోంది అతని మనస్సు. పక్క క్యాబిన్‌లోని మరో జంట వీరిని చూసి ముసిముసిగా నవ్వుకుంటున్నారు. పడవలోని యువకులు వారిని అదోలా చూస్తూ ఉడుక్కుంటున్నారు. ఓ వృద్ధ



# పరిష్వంగం...

– యల్లమంచి దిలీప్ కుమార్.

జంట వారిని చూసి తమ గతాన్ని నెమరేసుకుంటున్నారు.

ప్రకృతి సైతం వారి సాన్నిహిత్యాన్ని చూడలేక మలి సిగ్గు తెరలు కప్పుకుంది. అక్కడి సుందర దృశ్యాల్ని అతడు వర్ణించి చెబుతుంటే ఆమె తాదాత్మ్యంతో అతని వైపే చూస్తూ ఆసక్తిగా వింటోంది. అందమైన ఆమె ముఖారవిందాన్ని తన చేతుల్లోకి తీసుకొని ఆ స్పర్శానుభూతిని ఆస్వాదిస్తున్నాడు వరుణ్. అదే పడవలో ప్రయాణిస్తున్న ఓ భావుకుడు తాను రాసిన గీతాన్ని రాగయుక్తంగా పాడుతున్నాడు. పడవ ఏటి ఒడ్డుకు చేరింది. ప్రయాణీకులు ఒక్కొక్కరు దిగి తమ గమ్య స్థానాల వైపు సాగిపోతున్నారు. చివరకు వరుణ్, స్వప్నలు మాత్రమే మిగిలారు.

వారిరువురు మౌనంగా ఇసుకలో నడుస్తున్నారు. అతని చెయ్యి ఆమె చేతితో కలసి రసానుభుతిని అనుభవిస్తోంది. ఎటు చూసినా ప్రకృతి సహవాసం తప్ప, మరేమీ లేదు. మనుష్య సంచారం మచ్చుకైనా లేని ఆ ఏకాంతంలో వరుణ్ స్వప్న చెవిలో ''ఐ లవ్ యూ డార్లింగ్'' అన్నాడు గుసగుసగా.

అందుకు ప్రతిగా పలికింది ఆమె గొంతు ''ఐ టూ లవ్ యూ వరుణ్'' అని.

''నిన్ను చూడాలని ఎంతగా వేచానో నీకు తెలియదు ప్రియా, సంవత్సరాలుగా నీ తోడు కోసం తల్లడిల్లిపోయాను, పోనీలే ఇప్పటికైనా నీ సాంగత్య భాగ్యం నాకు దక్కింది'' అన్నాడు వరుణ్.

''అంతా అబద్ధాలే , తమరి కవిత్వ పైత్యంతో యూనివర్సిటీలో ఎందరు భామలకు లాలిత్యాన్ని పంచారో, అందుకే కవిత్వం ప్రవాహంలా పొంగుకొస్తోంది'' అంది స్వప్న. దాంతో కొద్దిగా నొచ్చుకొన్నాడు వరుణ్.

''నా ప్రేమ, విరహం నీకు తమాషాగా ఉన్నాయి కదూ? నేను నీతో మాట్లాడనులే'' అన్నాడు కోపాన్ని ప్రదర్శిస్తూ.

''ఎందుకమ్మా నామీద అంత కోపం? నువ్వు వస్తావని, నీ ఒడిలో సేదతీరాలని నీ కోసం చకోర పక్షిలా ఇన్ని సంవత్సరాలుగా

ఎంత విరహాన్ని అనుభవించానో తెలపాలని ఎంతగా ఆత్రుత పడ్డానో నీకు తెలియదు'' అంది స్వప్న.

''నీకసలు నా మీద ప్రేమే లేదు, నా మీద నమ్మకం లేదు'' అన్నాడు వరుణ్. కొద్దిగా చలించింది స్వప్న.

''ప్లీజ్ అలా అనకు బావా, నా మనసులో నీ రూపం పదిలంగా వుంది'' అంది స్వప్న. ఇద్దరు చాలా దూరం నడిచారు. పెద్ద చెట్ల తోపు కనిపించింది. చుట్టూ చెట్లు, ఏపుగా పెరిగిన గడ్డి. మధ్యలో తాటాకులతో కట్టిన చిన్న పొదరిల్లు. జనావాసం సంచరించని ఆ ప్రాంతంలో బహుశా తమ లాంటి ప్రేమికులు సేద తీరడానికి, ఏకాంతంలో ఊసులాడుకోవటానికి ఎవరో కట్టిన పర్ణశాల కాబోలు అని భావించాడు వరుణ్. ఇద్దరూ ఆ గుడిసె లోకి ప్రవేశించారు. లోపల నేల మీద గడ్డి పరుచుకొని ఉంది.

''ఇక్కడ కూర్చొందాం'' అన్నాడు వరుణ్. అంగీకారంగా తల వూపింది స్వప్న.



అతడి పక్కనే ఆమె కూర్చొంది. ఆ ఏకాంతం అతడిని వివశుణ్ణి చేస్తోంది. మౌనం వారి మధ్య రాజ్యమేలింది. మెత్తని ఆమె ఒడిలో పవళించాడు వరుణ్. అతడి తలను ఆమె చేతి వేళ్ళు సుతారంగా స్పృశిస్తున్నాయి. ఆనందానుభూతిలో తేలుతున్నాడు వరుణ్. అతడి చేతులు క్రమంగా ఆమె నడుము చుట్టూ అల్లుకున్నాయి. ఆ స్పర్శను తన్మయత్వంతో ఆస్వాదిస్తోంది స్వప్న. ఆమె నడుంచుట్టూ అతని చేతులు నాట్యం చేస్తున్నాయి. ఆమె శంఖం కింద అతని చేతి వేళ్ళు సయ్యాటలాడుతూ శంఖం కిందకు వంచాయి. ఆర్తితో, తమకంతో అతని అధరాలు ఆమె అధరామృతాన్ని మత్తుగా, గ్రోలుతున్నాయి.

స్వర్గ లోకాల్లో విహరిస్తున్నారు ఆ జంట. మధురోహల్ని వాస్తవాలుగా మలచుకొని స్వాంతనం పొందుతున్నారు వాళ్ళు.

ఆ రసికతను ఆసాంతం పొందాలనే తహతహ ఇద్దరిలో చోటు చేసుకుంది. గాఢ పరిష్వంగంలో మమేకమైపోయారు ఆ రాగ జీవులు. భానుడు సైతం వారి సంగమానికి సహకరిస్తూ పడమటి దిశకు వాలిపోతున్నాడు. ఆమెపై అతడు మత్తుగా వాలిపోయాడు. ఆమె ఎదపై అతడి చేయి నాట్యం చేస్తోంది. అతడి మొఖంలో అనుభూతి తాలుకూ తన్మయత్వం ప్రస్ఫుటమవుతోంది.

ఆమె నాభి చుట్టూ నర్తిస్తున్న అతని మునివ్రేళ్ల లాఘవంగా ఇంకొంత నైపుణ్యంగా కుచ్చీళ్ళను లాగుతోంది. ''ప్లీజ్ వద్దు'' అని గుసగుసలాడుతున్న ఆమె పెదాలు అర్థోక్తిగా ఆగిపోయాయి. ఆమె మనసు తొందరపడవద్దని సంజ్ఞ చేస్తున్నా వినే స్థితిలో లేదు ఆమె తనువూ. అతని కరాలు సున్నితంగానే ఆమెను వివస్త్రను చేశాయి. అంతే సృష్టి కార్యాన్ని సంపూర్తి గావించే పనిలో వారు లీనమయ్యారు.

అప్పటి దాకా బెట్టు చూపిన ఆమె అంతరాత్మ మెల్లమెల్లగా ఆ అనుభూతిని అంగీకరించింది. రెండు ఉత్తుంగ తరంగాల్లా ఆమె వక్షద్వయం ఎగిసి పడుతోంది. ఆ సాన్నిహిత్య జలపాతంలో వారిరువురు ఓలలాడుతున్నారు. ఆమె జఘన మైదానంలో అతడి హస్తాలు నైపుణ్యత ప్రదర్శిస్తున్నాయి. రసికత అనుభవించిన ఆ దేహాల నుంచి ప్రతిఫలంగా రాలుతున్న స్వేద బిందువులు ముత్యాల్లా మెరుస్తున్నాయి.

అలా సంగమ తృప్తిని సుదీర్ఘంగా, ప్రశాంతంగా పొంది విశ్రమించాయి వారి తనుమనస్సులు.

ఇంటికి వెళ్ళడానికి తిరిగి పయనమయ్యారు ఆ జంట. పడవ కోసం ఎదురు చూస్తున్న వరుణ్ చేతిపై చల్లని స్పర్శ తగలడంతో తలెత్తి చూశాడతను. స్వప్న ఏడుస్తోంది. అతని గుండె ఆమె పట్ల ఆత్మీయతతో స్పందించింది.

''ఏయ్ ఏమిటిది, చిన్న పిల్లలా ఏడుస్తున్నావా? ఇపుడేమయిందని? ఎలాగూ పెళ్ళి చేసుకోబోతున్నాం, కాకపోతే ఆ అనుభవాన్ని ముందుగా స్వంతం చేసుకున్నాము, ఇంత మాత్రానికే కన్నీరు మున్నీరు అవుతావేం'' అన్నాడు వరుణ్. ఇద్దరూ పడవ ఎక్కారు.

అతడి గుండెపై ఆమె తల పెట్టుకుని విశ్రమిస్తోంది. ఆ అనుభూతి తాలుకూ జ్ఞాపకాలు మదిలో పదిలంగా ఉండాలని అతను తలపోస్తున్నాడు. ఇందాకా ఆమె నుంచి పొందిన మహాద్భుత అనుభవం స్మృతుల్ని జ్ఞప్తికి తెచ్చుకొని ఉత్తేజంతో పరవశిస్తోంది అతని మనస్సు. అతడి ఒడిలో తల పెట్టుకొని ఏదో పరాధ్యానంగా వుంది స్వప్న. పడవ దిగి ఆవలి ఒడ్డుకు చేరారు ఆ జంట. మంచి నీళ్ళ కోసం ఏటికొచ్చిన పల్లె పడుచులు ఆ జంటను తదేకంగా చూస్తున్నారు. వృద్ధ నారీమణులు బుగ్గలు నొక్కుకుంటున్నారు. కొద్దిగా ఇబ్బందిగా ఫీలయింది స్వప్న. వడివడిగా నడిచింది ఆమె. అనుసరించాడు వరుణ్. బస్సెక్కారు ఇద్దరూ. స్వప్న నిద్రపోతోంది. వరుణ్ సీటులో కూర్చొని కిటికీలో నుంచి బయట కనిపించే ప్రకృతి దృశ్యాలను చూస్తున్నాడు. పచ్చని పంట పొలాల నుంచి తమ పనులు ముగించుకొని పల్లెపడుచులు, యువకులు ఇళ్ళకు పయనమవుతున్నారు. ఆ సాయం సంధ్యలో నీల వర్ణంలో ఆకాశం ముచ్చట గొలుపుతోంది. ఆ సుందర దృశ్యాల్ని చూస్తున్న అతని మానసం ఆనంద తాండవం చేస్తోంది. వైజాగ్ వచ్చింది. స్వప్నకు బస్టాండ్‌లో

వీడ్కోలు చెప్పి మళ్ళీ వీలు చూసుకొని ఇంటికి వస్తానని చెప్పి, అతను తన ఫ్రెండ్ వినయ్‌ను కలవటానికి అనకాపల్లి వెళ్ళాడు.

వినయ్ అతనిని చూడగానే ఎదురొచ్చి , సాదరంగా ఆహ్వానించాడు. బాల్య స్నేహితునితో సరదాగా కాలక్షేపం చేసి అతడు తిరిగి హైదరాబాద్ వెళ్ళాడు. సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లోకి అడుగు పెట్టి హాస్టల్ వైపు నడిచాడు.

''ఏరా బావా, స్వప్నతో నీకు తొందరలోనే పెళ్ళి అని విన్నాం, సన్నాహాలు ఎంత వరకు వచ్చాయి'' అంటూ ఆటపట్టించారు అతన్ని.

మరునాడు క్లాసు కెళ్ళాడు వరుణ్. ''కొత్త వరునికి స్వాగతం, సుస్వాగతం'' అంటూ గర్ల్స్ నాటక ఫక్కీలో టీజ్ చేశారు. అతనికి కొంచెం చిర్రెత్తుకొచ్చింది.

''అసలు నాకు పెళ్ళి నిశ్చయం అయిందన్న సంగతి నాకు కూడా తెలియకుండా మీకెలా తెలుస్తుంది? మీకు ఆ విషయం ఎవరు చెప్పారు?'' అన్నాడు కొంచెం చిరాగ్గా. వసంత్‌ని చూపించారు అందరూ. వసంత్ విజయనగరం వాడు కావటం మూలానా వాడు చెప్పింది వీళ్ళంతా నమ్మి నన్నేడిపిస్తున్నారు అని వరుణ్ మనసులో అనుకొని అతడి వైపుకోరగా చూశాడు.

''సారీరా మావా! ఈ రోజు ఏప్రిల్ ఫస్ట్‌కదా! నువ్వు ఊరు నుంచి వస్తావని, నిన్ను ఆట పట్టించాలని మన క్లాసులో వాళ్ళందరూ వ్యూహం పన్నారు. ఇందులో నాది చిన్న పాత్ర మాత్రమే'' అనడంతో క్లాసు మొత్తం బిగ్గరగా నవ్వారు. విధిలేక వాళ్ళతో పాటు శృతి కలిపాడు వరుణ్.

☆☆☆

''బావా, బావా నిద్ర లే, టైమెంతయిందో తెలుసా?'' అతని బావ మరిది బాబీగాడు వచ్చి నిద్ర లేపటంతో మరదలు స్వప్నతో రసలోకంలో జీవిస్తున్న వరుణ్ ఇదంతా కల అన్నమాట! అనుకుంటూ పక్కమీంచి లేచాడు. కింద హాల్లో టీ.వీ. చూస్తున్న స్వప్నను చూసి ''ఎలా ఉన్నావు స్వప్నా'' అన్నాడు.

బాగానే ఉన్నానని తల ఊపుతూ, ''తమరు ఏదో కలల్లో విహరిస్తున్నారట్టున్నారు కాబోలు, బారెడు పొద్దెక్కాక ఇప్పుడు నిద్ర లేచారు'' అని స్వప్న ఎగతాళి పట్టించడంతో తానూ నవ్వాడు వరుణ్. అంతలో మావయ్య వచ్చారు.

''ఏం బాబూ పరీక్షలు బాగా రాశావా? అని అడిగారు. బాగా రాశానని చెప్పాడు వరుణ్. ఆ రోజంతా అత్తమామలతో, బావమరిదితో, స్వప్నతో గడిపి విజయనగరం ప్రయాణమయ్యాడు.

ట్రైన్‌లో. కిటికీ పక్కన కూర్చొని మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు, ఇంటికి వెళ్ళగానే తనకు, స్వప్నతో పెళ్ళి ఖాయం చేయమని తల్లిదండ్రులకు చెప్పాలని. అలా అనుకున్న తర్వాత అతని మనస్సు ఆనందంతో ఊరడిల్లింది. స్వప్న గురించి తాను కన్న కల గుర్తొచ్చి అతను జాలీగా నవ్వుకొంటున్నాడు...

★


## పిల్లలు పుట్టని దంపతుల్లారా !

**విక్రమ నామ సంవత్సరములో మీకు సంతాన ప్రాప్తికై ఇవే మా ఆకాంక్షలూ, శుభాకాంక్షలు !!**
**రండి, మీ కృషీ, మా ప్రయత్నం ఫలించాలి, మీకు సంతాన భాగ్యం కలగాలి !!**
**ప్రపంచ స్థాయి సంతాన సాఫల్యతా చికిత్సలని మన రాష్ట్రమంతటా పొందండి !!**

## డా॥ రమా సంతాన సాఫల్య కేంద్రం

**హైదరాబాద్ - విజయవాడ - రాజమండ్రి (త్వరలో తిరుపతి - కర్నూలు - కరీంనగర్ - విశాఖపట్నము)**

**ఇక్కడ అన్ని ఆధునిక శాస్త్రీయ పరీక్షలు, చికిత్సా పద్ధతులతో పాటు IVF-ET (టెస్ట్‌ట్యూబ్ బేబి), GIFT-ZIFT, ICSI - Micro Manipulation పద్ధతులు మీకు అందుబాటులో ఉన్నాయి.**

పిల్లలు పుట్టకపోవడానికి కారణాలు అనేకం. ఈ కారణాలని సమగ్రంగా కనుక్కోవటానికి అవసరమైన వైద్య పరీక్షలన్నీటినీ ఒకేచోట ఏర్పాటు చేసి తగిన వైద్య సహాయం అందించటానికి 1991లో రాష్ట్రంలో ప్రప్రథమంగా ఒక సమగ్రమైన హాస్పిటల్‌ని **"డా॥ రమా సంతాన సాఫల్య కేంద్రం"** పేరుతో హైదరాబాదులో ప్రారంభించాము. అహర్నిశలు శ్రమించి ఈ కేంద్రాన్ని దేశంలోని, ప్రపంచంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా రూపొందించాము. నేడు ప్రపంచంలో వైద్య విజ్ఞాన శాస్త్రానికి అందుబాటులో ఉన్న అత్యాధునిక పద్ధతులు అన్నీ మన కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి.

ఎన్ని సాంప్రదాయ, శాస్త్రీయ వైద్య పద్ధతుల ద్వారా ప్రయత్నించినా పిల్లలు పుట్టని దంపతుల కోసం ఈ మధ్య కాలంలో అందుబాటులోకి వచ్చిన పద్ధతి - టెస్ట్ ట్యూబ్ బేబి పద్ధతి.

టెస్ట్ ట్యూబ్ బేబీకై వివిధ పద్ధతులతో సహా ICSI- మైక్రో మ్యానిపులేషన్ అన్న సాంకేతిక పద్ధతిని మీకు మన రాష్ట్రంలో మొదటిసారిగా అందుబాటులోకి తెచ్చాం.

ఈ చికిత్సా విధానాలకు అవసరమైన వైద్య విజ్ఞాన పరికరాలను, ప్రతి కేసుకి వాడే డిస్పోసబుల్స్‌ను, మీడియాను ప్రపంచమంతటి నుండి దిగుమతి చేసుకొని, అందించే సేవల్లో ఎక్కడా రాజీ పడకుండా సంతాన ప్రాప్తికై కృషి చేస్తున్నాం. మీరూ - మేమూ కలిసి ప్రయత్నిస్తే మీరు అంతర్జాతీయ స్థాయిలో వైద్య సలహా సహాయాలను పొందవచ్చు.



**సూచనలు :** ● ఒక సంవత్సర కాలం కావాలనుకున్నా సంతానం కలుగని దంపతులు వెంటనే సంప్రదించడం ఉత్తమం. ● వచ్చే ముందు 5 రోజులు భార్యా భర్తలు దూరంగా ఉండాలి. ● ఒకటి, రెండు సార్లు గర్భస్రావం జరిగిన వాళ్ళు మళ్ళీ గర్భధారణ కోసం ఆగకుండా తప్పనిసరిగా ముందుగానే రావాలి. ● వివాహం జరిగాక కూడా ఋతుక్రమం సరిగాలేని వాళ్ళు తక్షణం సంప్రదించాలి. లేకపోతే తీరని నష్టం జరగవచ్చు. ● తమ పాత రిపోర్టులన్నీ తెచ్చుకోవాలి. ● బయటి నుండి వచ్చే వారికి రోజుకి రూ.100/- నుండి రూ. 225/- లోపుగా గదులు లభిస్తాయి.

***కృషితో నాస్తి దుర్భిక్షం ! ప్రయత్నే ఫలీ !!***

## Dr. RAMA'S INSTITUTE FOR FERTILITY

**(A Unit of Diana Medical Services Pvt. Ltd.)**

**గోల్డ్ స్పాట్ కంపెని ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాదు - 016. ఫోన్లు : 33॥255, 33।2294.**

Email : doctor papolurama@netscape.net

***రాజమండ్రి***

**మారుతీ గ్యాస్ ఏజన్సీ కాంపౌండ్, కోరుకొండ రోడ్డు, మూడవ వీధి, రాజమండ్రి. ఫోన్ : 476693, ఫ్యాక్స్ : 476693.**

***విజయవాడ***

**కాంధారి హోటల్ ఎదురు వీధి, బాంబే డైయింగ్ వెనుక, విజయవాడ. ఫోన్ : 485874**

**ఉ॥ 9.30 నుండి సా॥ 6.00 గం॥ ల వరకు**

**హెచ్చరిక :** సంతానం కోసం వివిధ ప్రయత్నాలు చేసి విసిగి వేసారిపోయిన దంపతుల నిరాశను, నిస్సహాయతను వ్యాపార కారణాల రీత్యా దుర్వినియోగ పరచుకోవటానికి అనేక మంది సరైన శిక్షణ, అనుభవం, తగిన పూర్తి సాధనా సామగ్రి లేకుండానే IVF, ICSI, Laserdiode లాంటివన్నీ తమ వద్ద ఉన్నాయని ప్రచారం చేసుకుంటున్నారు. కాబట్టి పేషంట్లు ఎక్కడికి వెళ్ళినా ముందుగానే వాస్తవాలను నిర్ధారించుకుంటే వారి ఆరోగ్యానికి, సంతాన సాఫల్యతకి, కష్టపడి సంపాదించిన డబ్బుకి ప్రయోజనం ఉంటుంది.